manisakshitelugudaliy@gmail.com

మణి సాక్షి

MANISAKSHI

నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు

ఎడిటర్ : తాండ్ర శంకర్ గౌడ

జాతీయ తెలుగు | సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను

మండల రిపోర్టర్లు

నియోజకవర్గం రిపోర్టర్లు

జిల్లా స్టాప్ రిపోర్టర్లు

కావలెను సంప్రదించండి

96184 67971

సంపుటి 03 , సంచిక : 05 . సోమవారం ,21 - 09 - 2026 , పేజీలు : 04, వెల : రూ 2/, సర్క్యూలేషన్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్

నేను వాళ్లూ, వీళ్లూ వదిలిన బాణాన్ని కాదు కవిత

- కొడంగల్‌లో పాంచజన్య సంకల్ప సభ
- కొడంగల్ గడ్డపై నుంచి చెబుతున్నా.. నేను ఎవరి బాణాన్ని కాదు అంటూ కవిత వ్యాఖ్యలు
- అధికారానికి దూరంగా ఉన్న బహుజనుల బాణాన్ని నేనని వ్యాఖ్య
- యువత, బహుజనుల కోసం ఎవరితోనైనా పోరాడుతానని ప్రకటన
- అక్షరాస్యత విషయంలో సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించిన కవిత



తాను వాళ్లూ వీళ్లూ వదిలిన బాణాన్ని కాదని, దశాబ్దాలుగా అధికారానికి, విద్యకు దూరంగా ఉన్న బహుజనుల బాణాన్ని అని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. యువత, బహుజనుల హక్కుల కోసం ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌తో అయినా కొట్లాడటానికి సిద్ధమని ఆమె ప్రకటించారు. వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో ఆదివారం నిర్వహించిన 'పాంచజన్య సంకల్ప సభ'లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.సభకు ముందు కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా వేదిక వద్దకు చేరుకున్న కవిత, తన రాజకీయ వైఖరిని వివరిస్తూ ప్రత్యర్థులపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "నన్ను కాంగ్రెస్ వదిలిన బాణమని బీఆర్ఎస్ వాళ్లు, కేసీఆర్ వదిలిన బాణమని రేవంత్‌రెడ్డి అంటున్నారు. మరికొందరు తలకాయ లేనివాళ్లు బీజేపీ బాణమని మాట్లాడుతున్నారు. కొడంగల్ గడ్డపై నుంచి నేను ఒక్కటే చెబుతున్నా. నేను తెలంగాణ బహుజనుల బాణాన్ని. యువజనుల యుద్ధ నినాదాన్ని. అంబేడ్కర్ వాదాన్ని, మహాత్మ జ్యోతిబా ఫులే ఆత్మగౌరవ నినాదాన్ని నేను" అని కవిత ఉద్ఘాటించారు.ఒక మహిళ ఎవరి మద్దతు లేకుండా రాజకీయంగా నిలబడగలదని నిరూపించేందుకే ఇక్కడికి వచ్చానని, ప్రజలు తనకు ధైర్యం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కవిత విమర్శలు చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని గట్టు, కేటీ దొడ్డి మండలాల్లో అక్షరాస్యత రేటు అఫ్గానిస్తాన్‌తో సమానంగా ఉందని, గతంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన రేవంత్ రెడ్డి అప్పుడు ఏం చేశారని నిలదీశారు.


కాంగ్రెస్‌కు రాజకీయ
నిమజ్జనం ఖాయం

ఖైరతాబాద్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు రాజకీయ నిమజ్జనం ఖాయం: బండి సంజయ్

కాంగ్రెస్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శలు చేశారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు రాజకీయ నిమజ్జనం చేయడం ఖాయమని ఎద్దేవా చేశారు.

కరీంనగర్ జిల్లా, సెప్టెంబర్ 20 కాంగ్రెస్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ (ఝీఅఎఱ ఝాఅయ్యిఎ ఖబఝతీ) విమర్శలు చేశారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు రాజకీయ నిమజ్జనం చేయడం ఖాయమని ఎద్దేవా చేశారు. ఈరోజు (ఆదివారం) కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. దానం నాగేందర్ తను వినాయకుడితో పోల్చుకోవడం సరికాదని పేర్కొన్నారు. వినాయకుడిని చివరిలో నిమజ్జనం చేస్తారనే విషయం దానం నాగేందర్‌కు తెలియదా.? అని ప్రశ్నించారు.

దానం నాగేందర్ నిండు నూరేళ్లు జీవించాలని బండి సంజయ్ కోరుకున్నారు. కాంగ్రెస్ తమకు పోటీనే కాదని స్పష్టం చేశారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికను ఎదుర్కొనే సత్తా కాంగ్రెస్‌కు లేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ నేతల ఫాంహౌస్ సందర్శన ఓ జోక్ లాగా ఉందని వ్యంగ్యంగా మాట్లాడారు. కేసీఆర్ కుటుంబ ఫాంహౌస్‌లు ఏమైనా టూరిజానికి కేంద్రాలా.? అని ప్రశ్నించారు. ప్రైవేటు భూముల్లోకి వెళ్లడానికి కాంగ్రెస్ నేతలకు అధికారం ఎక్కడదని బండి సంజయ్ ప్రశ్నించారు.


కరీంనగర్‌లో దొంగల బీభత్సం..
లేడీ గెటప్‌లో వచ్చి ATM లూటీ

కరీంనగర్ జిల్లాలో రెచ్చిపోయిన దొంగలు.. రెండు ఎస్బీఐ ఏటీఎంల చోరీ..

కరీంనగర్ జిల్లాలో ఆదివారం తెల్లవారుజామున దొంగలు రెచ్చిపోయారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎంలే లక్ష్యంగా వరుస చోరీలకు పాల్పడ్డారు. పోలీసులకు సవాల్ విసిరేలా పక్కా ప్లాన్‌తో లేడీ గెటప్‌లో చోటీలకు పాల్పడటం సంచలనంగా మారింది.

కరీంనగర్: జిల్లాలో ఆదివారం తెల్లవారుజామున దొంగలు రెచ్చిపోయారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ఏటీఎంలే లక్ష్యంగా వరుస చోరీలకు పాల్పడ్డారు. పోలీసులకు సవాల్ విసిరేలా పక్కా ప్లాన్‌తో దొంగతనాలు చేశారు. ఒక చోట సీసీ

తెలంగాణకు భారీ వర్ష సూచన..
మూడు రోజులు అప్రమత్తం



బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా తెలంగాణకు వర్ష సూచన

రానున్న మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం

సోమవారానికి వాయుగుండంగా, మంగళవారానికి తీవ్ర వాయుగుండంగా బలపడనున్న అల్పపీడనం

గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులు

సెప్టెంబర్ 24న పలు జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక

రైలు కంపార్ట్‌మెంట్‌లో పాము..
'జంగిల్ సఫారీ' అంటూ కేంద్రంపై కాంగ్రెస్ సెటైర్లు



రైలు కంపార్ట్‌మెంట్‌లో పాము ప్రత్యక్షం కావడంతో కలకలం

ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వాన్ని టార్గెట్ చేసిన కాంగ్రెస్ పార్టీ

ఇది రైల్వే శాఖ అందిస్తున్న 'జంగిల్ సఫారీ' థ్రిల్ అంటూ వ్యంగ్యం

రైల్వే మంత్రిని 'రీల్ మినిస్టర్'గా అభివర్ణిస్తూ తీవ్ర విమర్శలు

ప్రయాణికుల భద్రతను పట్టించుకోవడం లేదని ఆరోపణ

హైదరాబాద్‌లో లిఫ్ట్ ప్రమాదం నుంచి వ్యక్తిని కాపాడిన హైడ్రా

మూసాపేటలో లిఫ్ట్ ప్రమాదంలో చిక్కుకున్న వ్యక్తి

లిఫ్టుకు, గోడకు మధ్య వేలాడుతూ నరకయాతన

గంటన్నర పాటు శ్రమించి కాపాడిన డీఆర్ఎఫ్ బృందం

గోడను పగలగొట్టి, హైడ్రాలిక్ కట్టర్‌తో రెస్క్యూ ఆపరేషన్

క్షతగాత్రుడి కాలికి ఫ్రాక్చర్.. ఆసుపత్రికి



ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డే ప్రమాదకరం: హరీశ్ రావు

అవకాశం ఉన్నా కరెంట్ ఇవ్వకుండా లేని కరవును సృష్టిస్తున్నారంటూ హరీశ్ రావు ఫైర్

24 గంటల కరెంట్ పోయి 6-7 గంటలకే పరిమితమైందని విమర్శలు

మూడు పంటల నుంచి రైతుబంధు పెండింగ్‌లో పెట్టారని ఆరోపణ

పిట్ట బెదిరింపులకు భయపడేది లేదని ప్రభుత్వానికి హెచ్చరిక



మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

నేను వాళ్లూ, వీళ్లూ వదిలిన బాణాన్ని కాదు: కవిత

తాను వాళ్లూ వీళ్లూ వదిలిన బాణాన్ని కాదని, దశాబ్దాలుగా అధికారానికి, విద్యకు దూరంగా ఉన్న బహుజనుల బాణాన్ని అని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. యువత, బహుజనుల హక్కుల కోసం ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌తో అయినా కొట్లాడటానికి సిద్ధమని ఆమె ప్రకటించారు. వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో ఆదివారం నిర్వహించిన 'పంచజన్య సంకల్ప సభ'లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.సభకు ముందు కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా వేదిక వద్దకు చేరుకున్న కవిత, తన రాజకీయ వైఖరిని వివరిస్తూ ప్రత్యర్థులపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "నన్ను కాంగ్రెస్ వదిలిన బాణమని బీఆర్ఎస్ వాళ్లు, కేసీఆర్ వదిలిన బాణమని రేవంత్‌రెడ్డి అంటున్నారు. మరికొందరు తలకాయ లేనివాళ్లు బీజేపీ బాణమని మాట్లాడుతున్నారు. కొడంగల్ గడ్డపై నుంచి నేను ఒక్కటే చెబుతున్నా. నేను తెలంగాణ బహుజనుల బాణాన్ని. యువజనుల యుద్ధ నినాదాన్ని. అంబేడ్కర్ వాదాన్ని, మహాత్మ జ్యోతిబా ఫులే ఆత్మగౌరవ నినాదాన్ని నేను" అని కవిత ఉద్ఘాటించారు.ఒక మహిళ ఎవరి మద్దతు లేకుండా రాజకీయంగా నిలబడగలదని నిరూపించేందుకే ఇక్కడికి వచ్చానని, ప్రజలు తనకు ధైర్యం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కవిత విమర్శలు చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని గట్టు, కేటీ దొడ్డి మండలాల్లో అక్షరాస్యత రేటు అఫ్గానిస్తాన్‌తో సమానంగా ఉందని, గతంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన రేవంత్ రెడ్డి అప్పుడు ఏం చేశారని నిలదీశారు.దేశంలో మహిళలను మహారాణులుగా కీర్తిస్తారని, కానీ వంటింట్లోని గిన్నెల మీద కూడా మగవాళ్ల పేర్లే ఉంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. 29 రాష్ట్రాలున్న దేశంలో కేవలం ఒక్క రాష్ట్రానికి మాత్రమే మహిళ ముఖ్యమంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు. బహుజనులు, మహిళలు, యువత రాజకీయంగా ఎదిగేందుకు తన పోరాటం కొనసాగుతుందని కవిత తెలిపారు.

హైదరాబాద్‌లో లిఫ్ట్ ప్రమాదం నుంచి వ్యక్తిని కాపాడిన హైడ్రా

మూసాపేటలో లిఫ్ట్ ప్రమాదంలో చిక్కుకున్న వ్యక్తి లిఫ్టుకు, గోడకు మధ్య వేలాడుతూ నరకయాతన గంటన్నర పాటు శ్రమించి కాపాడిన డీఆర్ఎఫ్ బృందం గోడను పగలగొట్టి, హైడ్రాలిక్ కట్టర్‌తో రెస్క్యూ ఆపరేషన్ క్షతగాత్రుడి కాలికి ఫ్రాక్చర్.. ఆసుపత్రికి తరలింపు

హైదరాబాద్ నగరంలోని మూసాపేటలో ఆదివారం ఓ భవనంలో ప్రమాదం జరిగింది. లిఫ్టుకు, గోడకు మధ్య ఇరుక్కుని ప్రాణాపాయ స్థితిలో వేలాడుతున్న ఓ వ్యక్తిని హైడ్రా డీఆర్ఎఫ్ బృందం గంటన్నర పాటు శ్రమించి సురక్షితంగా కాపాడింది. ఈ ఘటన మూసాపేట ఆంజనేయ నగర్‌లోని ఓ మూడంతస్తుల భవనంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే, బాధితుడు మురళి (40), తన భార్యతో కలిసి గ్రౌండ్ ఫ్లోర్ నుంచి రెండో అంతస్తుకు లిఫ్ట్‌లో వెళ్లారు. రెండో అంతస్తు రాగానే ఆయన బయటకు అడుగుపెట్టే ప్రయత్నం చేశారు. అదే సమయంలో మూడో అంతస్తులో ఉన్న ఎవరో లిఫ్ట్ బటన్ నొక్కడంతో అది ఒక్కసారిగా పైకి కదిలింది. దీంతో మురళి ఒక కాలు రెండో అంతస్తులో, మరో కాలు లిఫ్ట్‌లో ఉండగానే ప్రమాదం జరిగింది. ఆయన శరీరం లిఫ్టుకు, గోడకు మధ్య ఇరుక్కుపోగా, కాలు గ్రిల్స్‌లో చిక్కుకుని వేలాడసాగారు. లిఫ్ట్‌లోనే ఉన్న ఆయన భార్య కేకలు వేయడంతో అపార్ట్‌మెంట్ వాసులు వచ్చి కాపాడేందుకు విఫలయత్నం చేశారు. అనంతరం ఉదయం 9:15 గంటలకు హైడ్రా కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించారు. వెంటనే కూకట్‌పల్లిలోని డీఆర్ఎఫ్ బృందం మార్షల్ జేడీవీ ప్రసాద్ నేతృత్వంలో 9:30 గంటలకే ఘటనా స్థలానికి చేరుకుంది. పరిస్థితి తీవ్రతను గమనించి సనత్‌నగర్ ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు తెచ్చిన హైడ్రాలిక్ కట్టర్ సాయంతో, లిఫ్ట్ పక్కన ఉన్న గోడను బద్దలుకొట్టి సుమారు గంటన్నర పాటు శ్రమించి మురళిని బయటకు తీశారు. ఉదయం 10:50 గంటలకు ఈ ఆపరేషన్ పూర్తయింది.భవనంలోని పాత గ్రిల్స్ లిఫ్ట్ సెన్సార్లు సరిగా పనిచేయకపోవడమే ఈ దుర్ఘటనకు కారణంగా తెలుస్తోంది. ఈ ప్రమాదంలో మురళి కాలు లిఫ్టుకు, గోడకు మధ్య నలిగిపోవడంతో ఫ్రాక్చర్ అయింది. సిబ్బంది అతడిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని కాపాడిన హైడ్రా డీఆర్ఎఫ్, ఫైర్ సిబ్బందిని స్థానికులు అభినందించారు.

తెలంగాణకు భారీ వర్ష సూచన.. మూడు రోజులు అప్రమత్తం

బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా తెలంగాణకు వర్ష సూచన రానున్న మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం సోమవారానికి వాయుగుండంగా, మంగళవారానికి తీవ్ర వాయుగుండంగా బలపడనున్న అల్పపీడనం

గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులు సెప్టెంబర్ 24న పలు జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉండటంతో తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు బలమైన ఈదురుగాలులు కూడా వీస్తాయని ఆదివారం విడుదల చేసిన బులెటిన్‌లో స్పష్టం చేసింది.వివరాల్లోకి వెళితే, ఆది, సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు పడొచ్చని వాతావరణ శాఖ తెలిపింది. ఇదే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తూ, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం ఉదయం ఉత్తర అండమాన్ సముద్రం, దాని పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమైన అల్పపీడనం, పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతోంది. ఇది సోమవారం (సెప్టెంబర్ 21) నాటికి తూర్పు మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా, మంగళవారం నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండంగా బలపడనుంది.బుధవారం ఉదయానికి ఈ వాయుగుండం ఉత్తర ఆంధ్రప్రదేశ్-దక్షిణ ఒడిశా తీరాలకు సమీపంలోకి చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో సెప్టెంబర్ 24న తెలంగాణలోని మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ ప్రత్యేకంగా హెచ్చరించింది. అలాగే ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల సహా మరికొన్ని జిల్లాల్లో గంటకు 50-60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది.

ఇదిలా ఉండగా, దక్షిణ కోస్తాంధ్ర, దాని పరిసర పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని వాతావరణ కేంద్రం వివరించింది. గడిచిన 24 గంటల్లో నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లో అత్యధికంగా 13.9 సెం.మీ., ములుగు జిల్లా ఏటూరునాగారంలో 10.4 సెం.మీ. వర్షపాతం నమోదైంది. తాజా హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డే ప్రమాదకరం: హరీశ్ రావు

అవకాశం ఉన్నా కరెంట్ ఇవ్వకుండా లేని కరవును సృష్టిస్తున్నారంటూ హరీశ్ రావు ఫైర్ 24 గంటల కరెంట్ పోయి 6-7 గంటలకే పరిమితమైందని విమర్శలు మూడు పంటల నుంచి రైతుబంధు పెండింగ్‌లో పెట్టారని ఆరోపణ పిట్ట బెదిరింపులకు భయపడేది లేదని ప్రభుత్వానికి హెచ్చరిక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రకృతి విపత్తు అయిన ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డే రాష్ట్రానికి అత్యంత ప్రమాదకరమని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కరెంట్ కోతలు విధిస్తూ, నీళ్లు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతోందని, రాష్ట్రంలో లేని కరవును సృష్టిస్తోందని ఆరోపించారు.యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరులో పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హరీశ్ రావు మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న సర్వేలన్నీ కేసీఆర్‌కు అనుకూలంగా ఉన్నాయని, అందుకే కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు పెరిగాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని చెప్పుకుంటూనే రాక్షస పాలన సాగిస్తోందని విమర్శించారు.

"అవకాశం ఉన్నప్పటికీ విద్యుదుత్పత్తి చేయకుండా బొగ్గు కొరత అనే సాకుతో కరెంట్ కోతలు విధిస్తున్నారు. కేసీఆర్ గారి హయాంలో 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తే.. ఇప్పుడు కేవలం 6-7 గంటల నాణ్యత లేని విద్యుత్ మాత్రమే వస్తోంది. దీంతో పంటలు ఎండిపోతున్నాయి. కృష్ణా నదిలో నీళ్లున్నా కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి లిఫ్టులను ఆన్ చేయడం లేదు," అని హరీశ్ రావు మండిపడ్డారు.

మూడు పంటల నుంచి రైతుబంధు నిధులు విడుదల చేయలేదని, కరోనా కష్టకాలంలో కూడా కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు ఆపలేదని గుర్తుచేశారు. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిపై ప్రమాణం చేసి కూడా సీఎం రేవంత్ రెడ్డి దేవుణ్ని మోసం చేశారని ఆరోపించారు. బాండ్ పేపర్లపై ఇచ్చిన 420 హామీలు, గొర్రెల పంపిణీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాల ఊసే లేదని విమర్శించారు. తనను ప్రశ్నించినందుకు పిట్ట బెదిరింపులకు పాల్పడితే భయపడేది లేదని, ఆయన సంగతి చూస్తామని హెచ్చరించారు.

"కేసీఆర్‌పై బురద చల్లితే రైతులకు న్యాయం జరగదు. పాలించడం చేతకాకపోతే నుదుటిపై 'నామమ్' రాసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలి" అని హరీశ్ రావు హితవు పలికారు.

రైలు కంపార్ట్‌మెంట్‌లో పాము.. 'జంగిల్ సఫారీ' అంటూ కేంద్రంపై కాంగ్రెస్ సెటైర్లు

రైలు కంపార్ట్‌మెంట్‌లో పాము ప్రత్యక్షం కావడంతో కలకలం ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వాన్ని టార్గెట్ చేసిన కాంగ్రెస్ పార్టీ ఇది రైల్వే శాఖ అందిస్తున్న 'జంగిల్ సఫారీ' థ్రిల్ అంటూ వ్యంగ్యం రైల్వే మంత్రిని 'రీల్ మినిస్టర్'గా అభివర్ణిస్తూ తీవ్ర విమర్శలు

ప్రయాణికుల భద్రతను పట్టించుకోవడం లేదని ఆరోపణ ఓ రైలు కంపార్ట్‌మెంట్‌లో పాము ప్రత్యక్షం కావడం ప్రయాణికులను తీవ్ర భయాందోళనకు గురిచేసింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్న కాంగ్రెస్ పార్టీ, కేంద్ర ప్రభుత్వంపై, రైల్వే శాఖ మంత్రిపై వ్యంగ్యాస్త్రాలు సంధించింది. ఇది రైలు ప్రయాణం కాదని, రైల్వే శాఖ అందిస్తున్న 'జంగిల్ సఫారీ' అని ఎద్దేవా చేసింది.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ తమ అధికారిక సోషల్ మీడియా ఖాతాలో ఓ వీడియోను పోస్ట్ చేసింది. ఆ వీడియోలో రైలు బోగీలోని ఓ బెర్త్ కింద పాము కదులుతూ కనిపించింది. ఈ వీడియోకు ఘాటైన వ్యాఖ్యను జోడించింది. "ఇకపై భారతీయ రైల్వేలో 'జంగిల్ సఫారీ' థ్రిల్‌ను కూడా పొందండి. అవును.. ఇదిగో రైల్లో మీతో ప్రయాణిస్తున్న ఈ సర్ప రాజు మీకు ఆ థ్రిల్‌ను అందిస్తాడు. ప్రయాణికుల భద్రతకు వాళ్లే బాధ్యులు. ఎందుకంటే, బలవంతంగా ఛార్జీలు పిండుకునే 'రీల్ మినిస్టర్'కు మీ ప్రాణాలంటే ఏమాత్రం లెక్కలేదు" అని కాంగ్రెస్ తీవ్రంగా విమర్శించింది.ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రయాణికుల భద్రత విషయంలో రైల్వే శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనడానికి ఇదే నిదర్శనమని పలువురు నెటిజన్లు, విపక్ష నేతలు కామెంట్లు చేస్తున్నారు.

కరీంనగర్ జిల్లాలో రెచ్చిపోయిన దొంగలు.. రెండు ఎస్బీఐ ఏటీఎంల చోరీ..

కరీంనగర్ జిల్లాలో ఆదివారం తెల్లవారుజామున దొంగలు రెచ్చిపోయారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎంలే లక్ష్యంగా వరుస చోరీలకు పాల్పడ్డారు. పోలీసులకు సవాల్ విసిరేలా పక్కా ప్లాన్‌తో లేడీ గెటప్‌లో చోటీలకు పాల్పడటం సంచలనంగా మారింది.

కరీంనగర్: జిల్లాలో ఆదివారం తెల్లవారుజామున దొంగలు రెచ్చిపోయారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ఏటీఎంలే లక్ష్యంగా వరుస చోరీలకు పాల్పడ్డారు. పోలీసులకు సవాల్ విసిరేలా పక్కా ప్లాన్‌తో దొంగతనాలు చేశారు. ఒక చోట సీసీ కెమెరాలను ధ్వంసం చేయగా, మరో చోట లేడీ గెటప్‌లో వచ్చి సీసీటీవీ కెమెరాలపై స్ప్రే కొట్టి మరీ నగదు ఎత్తుకెళ్లారు.కరీంనగర్ జిల్లా దురిషేడ్‌లో ఎస్బీఐ ఏటీఎంను ముగ్గురు దుండగులు టార్గెట్ చేశారు. ఇవాళ (ఆదివారం) తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో స్కార్పియో వాహనంలో వచ్చిన దొంగలు ఏటీఎంలోకి చొరబడ్డారు. ముందుగా అక్కడి సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. ఆ తర్వాత గ్యాస్ కట్టర్ సాయంతో క్యాష్ మిషన్‌ను కట్ చేసి అందులోని నగదును దోచుకున్నారు. చోరీ అనంతరం దుండగులు స్కార్పియో వాహనంలో అక్కడి నుంచి పరారయ్యారు.ఇదే సమయంలో తిమ్మాపూర్‌లోని మరో ఎస్బీఐ ఏటీఎంలోనూ దుండగులు చోరీకి పాల్పడ్డారు. అయితే ఇక్కడ దొంగలు అనుసరించిన పద్ధతి పోలీసులను సైతం ఆశ్చర్యానికి గురిచేసేలా ఉంది. లేడీ గెటప్‌లో చోరీ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. తెల్లవారుజామున ఏటీఎంలోకి ప్రవేశించిన దుండగులు ఆ తర్వాత సీసీటీవీ కెమెరాలపై స్ప్రే కొట్టారు. తమ కదలికలు స్పష్టంగా రికార్డు కాకుండా చేసేందుకు దొంగలు ప్రయత్నించారు. అనంతరం ఏటీఎంలో చోరీకి పాల్పడ్డారు. జిల్లాలోని రెండు ప్రాంతాల్లో ఏటీఎంలను టార్గెట్ చేయడం, ముందస్తు ప్రణాళికతో సీసీటీవీ కెమెరాలను నిర్వీర్యం చేయడం సంచలనంగా మారింది.ఈ రెండు ఘటనలపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఘటనా స్థలాలకు చేరుకుని పరిశీలించారు. స్థానిక సీసీటీవీ ఫుటేజీలను స్వాధీనం చేసుకున్నారు. దొంగలు ఉపయోగించిన వాహనం, ఘటనకు ముందు, ఆ తర్వాత వారి కదలికలను పరిశీలిస్తున్నారు. దుండగులు ఏ దిశగా వెళ్లారనే దానిపైనా ఆరా తీస్తున్నారు. మరోవైపు, రెండు ఘటనలకు ఒకే ముఠా కారణమా? లేక వేర్వేరు ముఠాలు చోరీలకు పాల్పడ్డారా? అనే కోణంలోనూ దర్యాప్తు కొనసాగుతోంది.

అర్చకుడి కుటుంబానికి రూ.1.08 లక్షల ఆర్థిక సాయం...

జగిత్యాల, (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 21:

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం గుల్లకోట గ్రామానికి చెందిన ధూపదీప నైవేద్య అర్చకుడు సింహాచలం జగన్ అకాల మరణంతో ఆయన కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో పడకుండా ధూపదీప నైవేద్య అర్చక సమాఖ్య సంక్షేమ సంఘం అండగా నిలిచింది.జగిత్యాల జిల్లా, రాష్ట్ర ధూపదీప నైవేద్య అర్చక సమాఖ్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జగన్ కుటుంబానికి రూ.1,08,720 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా అర్చక సంఘం ప్రతినిధులు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కష్టసుఖాల్లో అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ధూపదీప నైవేద్య సంఘం అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ ఎన్. మహేంద్రాచార్య, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు ఓరుగంటి మాధవాచార్యులు, గ్రామ పురోహితులు ఆరుట్ల రంగాచార్యులు, ఇతర అర్చకులు పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా లీగల్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వేముల దేవేందర్ రెడ్డి ఎన్నిక...

జగిత్యాల:(మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 21:

తెలంగాణ లీగల్ స్టూడెంట్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా కమిటీని ఆదివారం హైదరాబాద్‌లో ఎన్నుకున్నారు.

రాష్ట్ర అధ్యక్షులు కే. బాలు నాయక్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ ఎన్. రాకేష్ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక ప్రక్రియ జరిగింది.

సంస్థ అభివృద్ధి, న్యాయ విద్యార్థుల సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయంపై అవగాహన కల్పించే లక్ష్యంలో భాగంగా ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.సంస్థపై ఉన్న నమ్మకం, విద్యార్థుల సమస్యల పట్ల అంకితభావంతో పనిచేస్తున్న వేముల దేవేందర్ రెడ్డిని జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. వారితో పాటు పలువురు సభ్యులను కూడా జిల్లా కమిటీలోకి తీసుకున్నట్లు తెలిపారు.

మీరు ఇచ్చిన జిల్లా కమిటీ లిస్ట్ ని చక్కగా ఫార్మాట్ చేసాను: నూతన జిల్లా కమిటీ కార్యవర్గం వేముల దేవేందర్ రెడ్డి – అధ్యక్షులు

ముత్యాల రమేష్ ప్రధాన కార్యదర్శి, ఆశల రాజశేఖర్ ఉపాధ్యక్షులు, రాగిళ్ల వేణుగోపాల్ అధికార ప్రతినిధి,

అబ్బ రాజేష్ మీడియా సెక్రెటరీ,పంతం సందీప్ కుమార్ జిల్లా లీగల్ అడ్వైజర్,కోణారపు ఆర్తి – ట్రెజరర్,తిరుమణి రాజశేఖర్ జిల్లా స్పోర్ట్స్ కార్యదర్శిలు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, జిల్లాలోని న్యాయ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొన్నారు.



పార్టీ ఫిరాయింపులకు మారుపేరు కాంగ్రెస్, బిఆర్ఎస్.

రాజకీయ నైతిక విలువలకు నిలువెత్తు నిదర్శనం బిజెపి....

పెగడపెల్లి: (మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 21:

ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ ఫిరాయింపుకు పాల్పడినందుకు బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి హైకోర్టులో వేసిన రిట్ పిటిషన్ పై దానం నాగేందర్ శాసనసభ సభ్యుడిగా అనర్హుడు అంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పును కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేక దేశవ్యాప్తంగా బిజెపి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తుందని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని దొంగలు దొంగలు అంటే భుజాలు తడుముకున్నట్టు ఉందని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. 2004 నుండి 2023 వ సంవత్సరం వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కలిసి పొత్తు పెట్టుకుని ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి అధికారాన్ని పంచుకున్నాయన్న విషయం వాస్తవం కాదా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సెంటిమెంట్ ను కాలరాయడానికి కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు లోపాయికారి ఒప్పందంతో రాజీనామాలు చేసి ఉప ఎన్నికలకు పోతే 2004లో గెలిచిన బిఆర్ఎస్ సీట్లు ఉప ఎన్నికల్లో ఎందుకు గెలవలేకపోయాయని ప్రశ్నించారు. 2014లో తెలంగాణ ఆవిర్భావం తర్వాత రెండు పర్యాయాలు అసెంబ్లీకి జరిగిన సాధారణ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన శాసనసభ్యులు బిఆర్ఎస్



లో చేరారని 2023 లో జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారు తప్ప ఏ ఒక్క బీజేపీ ఎమ్మెల్యే పార్టీ మారలేదన్న విషయం పిసిసి అధ్యక్షుడు గుర్తెరగాలని అన్నారు. తెలంగాణలో 2023 లో జరిగిన సాధారణ ఎన్నికల కంటే ముందు జరిగిన హుజురాబాద్, మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి పక్షాన పోటీ చేసిన ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు వారి వారి పార్టీలకు ప్రాథమిక సభ్యత్వానికి మరియు శాసన సభ్యత్వానికి రాజీనామా చేశాకే బిజెపి పార్టీ నుండి పోటీ చేసే అవకాశం కల్పించింది తప్ప కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల లాగా ఏ మందలో కడితే మనకేంటి మన మందలో ఈనితే సరిపోతుంది అనే ధోరణిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఊహించుకున్నాయని తప్ప బిజెపి ఎప్పుడైనా రాజకీయ నైతిక విలువలకు కట్టుబడి ఉందని అందుకే మొదటిసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డాక జరిగిన బల పరీక్షలో ఒక్క ఓటు తేడాతో ప్రభుత్వం కూలిపోయే ప్రమాదం ఉందని తెలిసినా అప్పటి ప్రధానమంత్రి వాజూపేయి గారు ఎలాంటి అవినీతికి పాల్పడకుండా స్వచ్ఛందంగా ఒక్క ఓటు తేడాతో ఓడిపోయినందుకు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేసి ఎన్నికలకు పోయారన్న విషయం కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలి అన్నారు. పీ.వీ నరసింహారావు ప్రధాని కావడానికి ఎంపీలను కొనుగోలు చేయడానికి పార్లమెంట్ సాక్షిగా డబ్బుల సూటుకేసులు మార్చుకున్నట్టు వాజ్పేయి మార్చుకోలేదని రేవంత్ రెడ్డి లాగా ఓటుకు నోటు లాంటి కార్యకలాపాలకు ఏనాడు బిజెపి పాల్పడలేదని రాజకీయ నైతిక విలువలకు కట్టుబడి ఉందనడానికి బిజెపి పార్టీ నిలువెత్తు నిదర్శనమని అన్నారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ ను శాసనసభ్యులుగా అనర్హుడు అంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పు వల్ల తనకు ఖైరతాబాద్ వినాయకుడికి వచ్చినంత పేరు వచ్చిందని విర్రవీగడం చేసిన తప్పుకు సిగ్గుపడకుండా పైగా వాపును చూసి బలుపు అనుకున్నట్లు ఉందని ఎద్దేవా చేశారు..

ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మంత్రి అడ్లూరి..

జగిత్యాల/ బుగ్గారం: (మణి సాక్షి)న్యూస్ సెప్టెంబర్ 21:

జిల్లాలోని బుగ్గారం మండల కేంద్రంలో సజీరా రహీముద్దీన్ కు మంజూరైన ఇందిరమ్మ ఇంటిని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు మంత్రి అడ్లూరి తెలిపారు. మంత్రి వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్య నందయ్య, గ్రామ సర్పంచ్ నక్క రాజవ్వ రాజయ్య, బుగ్గారం కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు నర్సగౌడ్, మాజీ జెడ్పిటిసి బాదినేని రాజేందర్ తో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





రేకుల మండపం ప్రారంభించిన మంత్రి లక్ష్మణ్ కుమార్..

జగిత్యాల/బుగ్గారం: (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 21:

బుగ్గారం మండలం శేకల గ్రామంలోని శ్రీ హనుమాన్ దేవాలయం లో రేకుల మండపాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. హనుమాన్ దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం రేకుల షెడ్డు నిర్మించడం అభినందనీయమని ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శేకల్ల గ్రామ అభివృద్ధికి తన వంతుగా సహకరిస్తానని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పర్శ రమేష్, ఆలయ కమిటీ చైర్మన్ ఠాగూర్ సుధీర్ సింగ్, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ తన్నీరు హరీష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగసభల్ల దినేష్, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్య, మాజీ జెడ్పిటిసి నేని రాజేందర్ తదితరులు పాల్గొన్నారు





పీఆర్సీని వెంటనే అమలు చేయాలి

- పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను ప్రకటించాలి.. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలి

- పీఆర్‌టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

జగిత్యాల: (మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 21:

ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తాత్సారం, నాన్చివేత ధోరణిని విడనాడి తక్షణమే చర్యలు చేపట్టాలని పీఆర్‌టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు, టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ఆదివారం పీఆర్‌టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పీఆర్సీని వెంటనే అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను ప్రకటించాలని కోరారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని పేర్కొన్నారు.ప్రభుత్వం పీఆర్సీ అమలుపై నాన్చివేత ధోరణిని విడనాడాలని హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎంతోకాలంగా పీఆర్సీ కోసంఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం వెంటనే పీఆర్సీని అమలు చేసి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను ప్రకటించి ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని కోరారు.కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ అనంతరం సామాజిక భద్రత కల్పించే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. డీఏస్సీ-2003 ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు మెమో నంబర్ 57 ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని హర్షవర్ధన్‌రెడ్డి కోరారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకుని అర్హులైన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని అన్నారు. ఉపాధ్యాయులకు బదిలీలతో కూడిన పదోన్నతుల ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ఈ నెలలోనే





విడుదల చేసి, అర్హత కలిగిన ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. 317 జీవో ప్రభావంతో ఇతర జిల్లాలకు బదిలీ అయిన భార్యాభర్తలైన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని హర్షవర్ధన్‌రెడ్డి కోరారు. భార్యాభర్తలైన ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియను పూర్తి చేసి వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 ట్రెజరీ పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. వేతనాల చెల్లింపులో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించి, ప్రతి నెలా సకాలంలో జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేయాలని హర్షవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. దీర్ఘకాలంగా సేవలందిస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిశీలించి వారికి తగిన వేతన ప్రయోజనాలు కల్పించాలని కోరారు.

సమావేశంలో సీనియర్ ఉపాధ్యాయ సంఘ నాయకుడు రొట్టె శ్రీనివాస్ పీఆర్‌టీయూ తెలంగాణ యూనియన్‌లో సభ్యత్వం స్వీకరించారు. అనంతరం ఆయనను పీఆర్‌టీయూ తెలంగాణ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా నియమించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా నరుకుల్లా శ్రీధర్‌ను నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. నూతనంగా నియమితులైన నాయకులు సంఘాన్ని జిల్లాలో మరింత బలోపేతం చేసి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని సమావేశంలో నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పాతూరి రాజిరెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగులవంచ చంద్రశేఖర్‌రావు, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతిరి తిరుపతిరెడ్డి, పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర, జిల్లా నాయకులు పల్లెపాటి వేణుగోపాల్‌రావు, చొల్లేటి శ్రీనివాస్, పులిపాక కిషన్, ఎన్.శ్రీధర్, కె.హరేందర్‌రెడ్డి, అట్ల శ్రీనివాస్‌రెడ్డి, రాచమల్ల శ్రీనివాస్, కనకయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుని సేవలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ నాయకులు....

కోరుట్ల (మణి సాక్షి) న్యూస్ ఆర్సి ఇంచార్జ్ సెప్టెంబర్ 21:

కోరుట్ల 6 వ వార్డు యకిన్ పూర్ గ్రామంలో ఆదివారం కిందివాడకట్టు రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్నేశ్వరుని భారతీయ జనతా పార్టీ నాయకులు. సోరూపాక రమేష్, ఎల్లాల నారాయణరెడ్డి, మామిడి మల్లేష్ రెడ్డి, కందరి శంకర్ రెడ్డి లు దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆ గణనాథుని ఆశీర్వాదంతో వర్షాలు బాగా కురిసి ఎలాంటి ఇబ్బందులు వాటిల్లకుండా పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నట్లు పేర్కొన్నారు.



ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసన్న కార్యక్రమం...

జగిత్యాల /గొల్లపల్లి (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 21

జిల్లాలోని గొల్లపల్లి మండలం చిల్వాకోడూరు గ్రామంలోని గండె వాడకట్టు ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి గండే సాయి కుమార్. గండె వెంకటేష్.బద్రి శ్రావణ్. అల్లాడి వేణు. గండె లక్ష్మణ్. అల్లాడి సుధాకర్. బద్రి నవీన్. బద్రి సాయికుమార్. గండే సాయి. గండే చెందు. గండె గిరిధర్. నక్క తిరుపతి. గండే శ్రావణ్. వంశీ. బండారి వంశీకృష్ణ. మహేందర్. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



గణనాథుడి పూజ లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వాడి కృష్ణారావు...

కోరుట్ల (మణి సాక్షి) ఆర్సి ఇంచార్జ్ సెప్టెంబర్ 21

: కోరుట్ల పట్టణంలో కొలువుతీరిన గణనాథులకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడుజువ్వడి కృష్ణారావు ఆదివారం పూజలునిర్వహించారు. పట్టణంలోని 23వ వార్డులో బెజ్జరపు భారద్వాజ ఆధ్వర్యంలో టీచర్స్ క్లబ్ రోడ్లో ఛాంపియన్స్ యూత్ ఆధ్వర్యంలో జవహర్ రోడ్డు లో వైశ్య సంగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమల లో పట్టణ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి తిరుమల వసంత గంగాధర్ లతో కలిసి జువ్వాడి కృష్ణారావు పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ కాంగ్రెస్ నాయకులు పుప్పాల ప్రభాకర్, ఎడ్ల రమేష్, చిట్టి మిల్లి రంజిత్ గుప్తా, ఎంబేరి సత్యనారాయణ, అరవింద్ , నరేష్ , రంజిత్ , తదితరులు పాల్గొన్నారు.



వైభవంగా వినాయక శోభాయాత్ర..

- డ్యాన్స్ చేసిన మంత్రి అడ్లూరి..

జగిత్యాల/ధర్మపురి (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 21:

జగిత్యాల జిల్లా ధర్మపురి లోని ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన శోభాయాత్ర కన్నుల పండుగగా జరిగింది. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జనం కార్యక్రమం ఆదివారం ధర్మపురిలో అంగరంగ వైభవంగానిర్వహించారు. శోభాయాత్రలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు వివిధ గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డ్యాన్స్ చేసి అందరినీ ఆకట్టుకున్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ప్రారంభమైన శోభాయాత్ర ధర్మపురి పట్టణ పురవీధుల్లో గణనాధుని ఊరేగిస్తూ గోదావరి నది తీరం వరకు సాగింది. భక్తుల కొలహాలం మధ్య గోదావరి నదిలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఆధ్యాంతం వైభవంగా సాగిన శోభాయాత్రకు ధర్మపురి ప్రజలు అడుగడుగున నీరాజనం పలికారు.



న్యాయవాద పరిషత్ కోరుట్ల కమిటీ ఏర్పాటు

గౌరవ అధ్యక్షుడి గా ప్రముఖ న్యాయవాది బోయిని సత్యనారాయణ.....

పట్టణ అధ్యక్షుడు భీమానాతి రఘు.....

కోరుట్ల, (మణి సాక్షి) న్యూస్ ఆర్సి ఇంచార్జ్ సెప్టెంబర్ 21,



జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో న్యాయవాద పరిషద్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో న్యాయవాద పరిషత్ గౌరవ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది బోయిని సత్యనారాయణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా న్యాయవాద పరిషద్ శ్రేణులు పేద బలహీన వర్గాల ప్రజలకు న్యాయ సేవలు అందించడంతోపాటు యువతకు చట్టాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలతో సామాజిక బాధ్యతలతో సేవలందిస్తున్నాయని తెలిపారు.న్యాయవాద పరిషత్ కోరుట్ల పట్టణ అధ్యక్షుడు భీమానాతి రఘు మాట్లాడుతూ జాతీయ భావజాలాలు,దేశభక్తి, సమాజ మానవ విలువలను తెలుపుతూ న్యాయ వృత్తిలో నిబద్ధత సామాజిక బాధ్యత కలిగిన న్యాయవాదులను తీర్చిదిద్దడమే న్యాయవాద పరిషత్ ప్రధాన లక్ష్యాలలో ఒకటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా న్యాయవాద పరిషత్ కోరుట్ల పట్టణ కమిటీని ప్రకటించారు.ఈ కమిటీ గౌరవ అధ్యక్షులుగా బోయినిసత్యనారాయణ, అధ్యక్షుడిగా భీమనాతి రఘు,ఉపాధ్యక్షులుగా గట్ల ప్రకాష్ ,రొండి రవి,ప్రధాన కార్యదర్శి గా చిట్యాల శివ,సహాయ కార్యదర్శులు బూరుగు గణేష్,వంగళ శ్రీనివాస్,కోశాధికారి చింతకింది కిరణ్,ప్రచార కార్యదర్శి బద్రి సృజన్ కుమార్,మహిళ విభాగ్ కమిటీ లో మోర్తాడ్ ఉమ,అల్లే పద్మకళ,గంప భాగ్యలక్ష్మి,న్యాయవాద పరిషద్ కార్యకరిని సభ్యులుగా బోలిశెట్టి రాజేందర్,ఆమెటి రమేష్,కుందారపు వివేక్,వేగ్యరపు అనిల్,పాతర్ల వంశీ, చిట్యాల నిఖిల్,జక్కుల ప్రవీణ్,కాటుకం మణికంఠ,నులిగొండ తిరుపతి నూతన కమిటి సభ్యులు న్యాయవాదుల సంక్షేమ,పెద ప్రజలకు న్యాయసహాయం, చట్టపరమైన అవగాహన ఈ కార్యక్రమాలు యువ న్యాయవాదులకు మార్గదర్శకత్వం సమాజంలో న్యాయ విలువల పరిరక్షణకు కృషి చేస్తామని తెలిపారు. కోరుట్ల పట్టణంలో న్యాయవాద పరిషత్ కార్యక్రమాలు విస్తృతం చేసి ప్రజలకు న్యాయ సేవలను చేరువ చేయడంతో పాటు న్యాయవృత్తి గౌరవాన్ని కాపాడుతూ సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలనినిర్ణయించారు.

గ్రామీణ యువతకు కొలువుల బాటలు.. కోదాడలో ఉద్యోగ జాతర350 కంపెనీలు.. 5,725 మంది అభ్యర్థుల

ప్రాథమిక ఎంపిక తొలి రెండు గంటల్లోనే 700 మందికి పైగా కొలువులు

ఉమ్మడి నల్లగొండ జిల్లా యువతకు మెగా జాబ్‌మేళా గొప్ప అవకాశమన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

కోదాడలో త్వరలో 'టాస్క్‌కేంద్రం ఏర్పాటు: మంత్రి శ్రీధర్‌బాబు....

కోదాడ : (మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 21:





వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,

స్పీకర్ గడ్డం ప్రసాద్, కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతిరెడ్డి

గ్రామీణ ప్రాంతాల యువతకు ఉద్యోగ అవకాశాలను వారి సొంత ప్రాంతానికి చేరువ చేయాలన్న లక్ష్యంతో కోదాడలో నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు అపూర్వ స్పందన లభించింది. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల నుంచి వేలాది మంది యువత తరలిరావడంతో కోదాడ పట్టణం యువతతో కిక్కిరిసిపోయింది. సుమారు 350 ప్రముఖ కంపెనీలు పాల్గొన్న ఈ భారీ నియామక కార్యక్రమంలో 5,725 మంది అభ్యర్థులు ప్రాథమికంగా ఎంపికయ్యారు. తొలి రెండు గంటల్లోనే 700 మందికి పైగా ఉద్యోగాలు సాధించగా.. ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే కొద్దీ ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మెగా జాబ్‌మేళాను సందర్శించి ఉద్యోగార్థులతో, కంపెనీల ప్రతినిధులతో మాట్లాడారు. వివిధ రంగాల్లో అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలు, అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను పరిశీలించారు. ఉద్యోగాలు పొందిన యువతకు మంత్రులు నియామక పత్రాలు అందజేసి అభినందించారు.

ఈ సందర్భంగా ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని యువతకు స్థానికంగానే పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు లభించేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. చదువుకున్న యువతకు ఉద్యోగం లభించడం వారి కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మార్చడంతోపాటు, గ్రామీణ ప్రాంతాల సామాజిక, ఆర్థిక ప్రగతికి దోహదపడుతుందని అన్నారు.

యువతలో ప్రతిభకు కొదవ లేదని.. సరైన అవకాశాలు, అవసరమైన నైపుణ్య శిక్షణ అందితే వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయి సంస్థల్లో రాణించగలరని మంత్రి పేర్కొన్నారు. విద్య, నైపుణ్యం, ఉపాధి---ఈ మూడు అంశాలకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని తెలిపారు.

కోదాడ వంటి గ్రామీణ ప్రాంతానికి ఇంత పెద్ద సంఖ్యలో ప్రముఖ కంపెనీలను తీసుకురావడం ద్వారా యువతకు హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లకుండానే ఉద్యోగ అవకాశాలను పరిశీలించే అవకాశం కలిగిందన్నారు. యువత, పరిశ్రమల మధ్య ప్రత్యక్ష అనుసంధానం ఏర్పడేలా ఇటువంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని చెప్పారు.మెగా జాబ్‌మేళాకు ముందుగానే 22 వేల మందికి పైగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోగా.. కార్యక్రమ ప్రాంగణంలో మరో 10 వేల మందికి పైగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. దీంతో మొత్తం నమోదు సంఖ్య 32 వేలు దాటింది. ఐటీ, ఫార్మా, తయారీ, విమానయానం, మౌలిక సదుపాయాలు, వైద్యం, బ్యాంకింగ్, రిటైల్ తదితర రంగాలకు చెందిన సుమారు 350 కంపెనీలు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముందుకొచ్చాయి.ఫ్లిక్స్‌కాన్, ఎల్‌అండ్‌టీ, ఎంఐఏఎల్, మహీంద్రా, టాటా, అరవింద్, ఎంఎస్ఎన్, మెట్రో, గూగుల్, ఇండిగో, అపోలో, మెడ్‌ప్లస్ తదితర ప్రముఖ సంస్థలతోపాటు పలు వర్ధమాన కంపెనీలు ఈ నియామక ప్రక్రియలో పాల్గొన్నాయి. అభ్యర్థుల అర్హతలకు అనుగుణంగా స్క్రీనింగ్, సాంకేతిక పరీక్షలు, వ్యక్తిగత ఇంటర్వ్యూలు నిర్వహించారు.

ఎల్‌అండ్‌టీ సంస్థ 40 మంది యువకులను ఎంపిక చేసి సగటున నెలకు రూ.21 వేల వేతనం అందించనున్నట్లు ప్రకటించింది. పలు కంపెనీలు సాంకేతిక, సాంకేతికేతర ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేశాయి. విమానయానం, అనుబంధ రంగాల్లో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు యువతలో నైపుణ్యాలను మరింత పెంపొందించాల్సిన అవసరం ఉందని ఇండిగో ప్రతినిధులు సూచించారు.

యువతకు ఉద్యోగాలే లక్ష్యం: మంత్రి

ఉత్తమ్‌కుమార్‌రెడ్డిమెగా జాబ్‌మేళాను ప్రారంభించిన రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ యువతకు ఉద్యోగ అవకాశాలను నేరుగా అందుబాటులోకి తీసుకురావాలన్న ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు."పాఠశాలలు, కళాశాలలు నిర్మిస్తాం.. రహదారులు వేస్తాం.. ఎత్తిపోతల పథకాలు, విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తాం. కానీ మన పిల్లలకు ఉద్యోగాలు ఇప్పించినప్పుడు కలిగే ఆనందం వీటన్నింటికంటే గొప్పది" అని అన్నారు. కోదాడ, హుజూర్‌నగర్, నడిగూడెం, మునగాల ప్రాంతాల ఇంజినీరింగ్ పట్టభద్రులకు హైదరాబాద్‌లోని ప్రముఖ సంస్థలను నేరుగా సంప్రదించే అవకాశం పరిమితంగా ఉండటంతో.. "యువత కంపెనీల వద్దకు వెళ్లలేకపోతే.. కంపెనీలనే యువత వద్దకు తీసుకురావాలి" అనే ఆలోచనతో జాబ్‌మేళా ఏర్పాటు చేసినట్లు వివరించారు.దాదాపు 365 కంపెనీలను ఆహ్వానించగా సుమారు 350 సంస్థలు స్పందించి కోదాడకు వచ్చాయని తెలిపారు. కార్యక్రమ విజయవంతానికి సహకరించిన జిల్లా యంత్రాంగం, పరిశ్రమల శాఖ, సింగరేణి అధికారులు, కంపెనీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపారు.జాబ్‌మేళాలో దరఖాస్తు చేసుకున్న ప్రతి అభ్యర్థికి ఉద్యోగం లభించే వరకు తమ కార్యాలయం నుంచి ఫాలోఅప్ చేస్తామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు.కోదాడలో త్వరలో 'టాస్క్' కేంద్రం: మంత్రి శ్రీధర్‌బాబు

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. కోదాడలో త్వరలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. స్థానిక పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ అందించి, మెరుగైన ఉద్యోగ అవకాశాలకు వారిని సిద్ధం చేయడమే ఈ కేంద్రం లక్ష్యమన్నారు.మెగా జాబ్‌మేళాలో 350కి పైగా కంపెనీలు పాల్గొని సుమారు 5,725 మంది అభ్యర్థులను ప్రాథమికంగా ఎంపిక చేయడం గొప్ప విజయమన్నారు. కార్యక్రమ విజయవంతానికి కృషి చేసిన అధికారులు, కంపెనీల ప్రతినిధులు, సుమారు 700 మంది వాలంటీర్లను అభినందించారు.ప్రభుత్వం ఒక్కటే అందరికీ ఉద్యోగాలు కల్పించడం సాధ్యం కాదని.. ప్రైవేటు రంగం కూడా ముందుకొచ్చి పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ, డిప్లొమా, ఐటీఐ, ఫార్మసీ తదితర విద్యార్హతలు కలిగిన యువతకు పరిశ్రమలు విస్తృత అవకాశాలు కల్పించాలన్నారు. ఎమ్మెల్యే ఎన్.పద్మావతిరెడ్డి విజ్ఞప్తి మేరకు కోదాడలో వీలైనంత త్వరగా 'టాస్క్' కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం యువత భవిష్యత్తుకు ప్రాధాన్యం ఈ సందర్భంగా మంత్రులు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, స్పీకర్ గడ్డం ప్రసాద్, కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతిరెడ్డి జాబ్‌మేళాను సందర్శించారు. కంపెనీల ప్రతినిధులు, ఉద్యోగార్థులు, ఎంపికైన అభ్యర్థులతో మాట్లాడారు. ఉద్యోగాలు సాధించిన యువతకు నియామక పత్రాలు అందజేసి అభినందించారు.

యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాకుండా.. భవిష్యత్తులో వారు పారిశ్రామికవేత్తలుగా ఎదిగి మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని మంత్రులుఆకాంక్షించారు. నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకుంటూ కష్టపడి పనిచేయాలని యువతకు సూచించారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాతోపాటు పరిసర జిల్లాల నుంచి వచ్చిన వేలాది మంది యువతకు ఒకే వేదికపై వందలాది కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలను పరిశీలించే అవకాశం కల్పించిన ఈ మెగా జాబ్‌మేళా.. గ్రామీణ ప్రాంతాల్లో యువతకు ఉపాధి అవకాశాలను చేరువ చేయడంలో కీలక ముందడుగుగా నిలిచింది.

గొల్లకోట బి ఆర్ ఎస్ మాజీ అధ్యక్షుడు దివంగత సింహాచలం జగన్ కుటుంబానికి ?21.36 లక్షల ఆర్థిక సాయం అందించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్...

?జగిత్యాల/ఎండపల్లి: (మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 21:





జగిత్యాల జిల్లా, ధర్మపురి నియోజకవర్గం, ఎండపల్లి మండలం గొల్లకోట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు దివంగత సింహాచలం జగన్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం నియోజకవర్గ నాయకులు కొండంత అండగా నిలిచారు.ఇటీవల అకాల మరణం చెందిన జగన్ గారి చిత్ర పటానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థికంగా ఆదుకునేందుకు బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం తరపున రూ. 10 లక్షలు, ధర్మపురి నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సేకరించిన రూ. 11,36,000లతో కలిపి మొత్తం రూ. 21,36,000/- ఆర్థిక సాయాన్ని శనివారం వారి కుటుంబ సభ్యులకు నేరుగా అందజేశారు.మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి జగన్ నివాసానికి వెళ్ళి, వారి కుటుంబానికి ఈ చెక్కును అందజేసి గాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ...పార్టీ అభివృద్ధికి, నియోజకవర్గంలో బిఆర్ఎస్ బలోపేతానికి సింహాచలం జగన్ చేసిన సేవలు ఎనలేనివి. ఆయన అకాల మరణం పార్టీకి తీరని లోటు. జగన్ పార్టీకి అందించిన సేవలను గుర్తుంచుకొని, వారి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం. బిఆర్ఎస్ పార్టీ జగన్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుంది" అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.